# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 6 | మే, 2026 | పుటలు 30


## ప్రపంచ చిత్రకళా దినోత్సవం శుభాకాంక్షలు !



మా లాంటి ఎంతో మంది చిత్ర కళాకారులను, కళాకారిణిలను ప్రోత్సహించిన శిష్టకరణం లేఖ పత్రిక లో ప్రచురించి మమ్మలిని ప్రోత్సహించిన లేఖ కుటుంబ సభ్యులందరికి ఇవే మా ప్రపంచ చిత్రకళా దినోత్సవం శుభాకాంక్షలు.

*- కేపి పట్నాయక్ (శిల్పి)*

### ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం |
| 7 | ముఖాముఖీ |
| 8 | బహిరంగ వేదిక |
| 9-12 | ఆలంబన క్షేత్రం |
| 13 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13 | తెలంగాణ |
| 14 | ఒడిశా |
| 15 | ఛత్తీస్గఢ్ |
| 16 | కలం స్నేహితులు |
| 17 | వ్యవస్థాపక సీమ |
| 18 | వివాహ వేదిక |
| 19-21 | ప్రతిభాస్థలి |
| 21 | మన యూట్యూబర్లు |
| 22-23 | ఆరోగ్యమస్తు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |
| 25-30 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |



## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగం లో శిష్టకరణములు

1) శ్రీ శ్రీనివాస్ వీణం గారు ది 01/04/26 బుధవారం నాడు, కృష్ణాజిల్లా పెడన పట్టణం లో ఒకటవ సచివాలయం పరిధిలో రెండు మరియు మూడు వార్డుల పింఛను లబ్ధిదారులకు ఇంటింటికి తిరిగి నగదు





పంపిణీ చేయడం జరిగింది.

2) తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీల సమావేశ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ విభాగ కమిటీ అధ్యక్షులు, శ్రీ ఎస్ ఎన్ కే మహంతి, విశాఖ జిల్లా శిష్టకరణ విభాగ కమిటీ అధ్యక్షులు శ్రీ మానాపురం శ్రీనివాస్ పట్నాయక్.

3) వేసవి తీవ్రత మరియు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో, పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు రోజు వారి వివిధ అవసరాలతో నిత్యం రద్దీగా ఉండే బంటుమిల్లి రోడ్డు గుడివాడ రోడ్ జంక్షన్ వద్ద నిరంతర శ్రామికులు సేవకులు పెడన శాసనసభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ వారి పిలుపుమేరకు చలివేంద్రం నిర్వహణ ప్రజాసేవలో భాగంగా శ్రీనివాస్ వీణం, ఫౌండర్ అండ్ ఛైర్మన్, మేమున్నాం సేవా సంస్థ, పెడన పట్టణం కృష్ణాజిల్లా మంచినీటి సరఫరా ప్రారంభం కొరకు మజ్జిగ పంపిణీ, ది 10/04/26 శుక్రవారం ఉదయం 11.00 గం..లకు ముఖ్యఅతిథిగా సంఘ సేవకులు డాక్టర్ B వెంకటేష్ MBBS MD జనరల్ ఫిజిషియన్ గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వారి చేతులు మీదుగా ప్రారంభం.




4) అమరావతి నగర్ పార్క్ లో రక్తదాన శిబిరం లో రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు, 76 వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ గంధం శ్రీనివాసరావు గారు, గాజువాక క్రైమ్ CI శ్రీ పార్థసారధి గారు, బలివాడ సత్యారావు, కరణం కనకారావు, బాసంగి తిరుపతిరావు గారు తదితరులు పాల్గొన్నారు



5) ది 20/04/2026 సోమవారం పెడన పట్టణం కృష్ణాజిల్లా లో భావి తరాల భవిష్యత్ దార్శనీకులు, అలుపెరగని స్వర్ణాంధ్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలలో భాగంగా మహిళామణులు చేత కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేసిన 'మేమున్నాం సేవా సంస్థ' ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం.



6) మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కొల్లు రవీంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కమహంతి రాజా.



# కీర్తి కిరీటాలు

## నాగసాయి న్యూస్ పేపర్ ప్రారంభం

విశాఖపట్నం వాస్తవ్యులు, శిష్టకరణం ప్రముఖులు, ఏపీ డబ్ల్యూజెఎఫ్ విశాఖపట్నం నగర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ అయిన శ్రీ పోతుమహంతి నారాయణ గారి ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖ కేంద్రంగా "నాగసాయి న్యూస్ పేపర్" అనే పేరుతో చక్కని నూతన దినపత్రిక 9-4-2026 శుభ గురువారం నాడు ప్రారంభించడం జరిగినది. ఈ దినపత్రిక దిన దిన ప్రవర్ధమానమై పాఠకుల మన్ననలను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కుమారి రమణి ప్రతిభ

ఇటీవల విశాఖపట్నం లో జరిగిన 5వ రాష్ట్ర స్థాయి డెడ్ లిఫ్ట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గరివిడి కి చెందిన మన శిష్ట కరణం అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి కుమారి రాజమహంతి రమణీప్రియ గారు. 74 కిలోల విభాగంలో రజత పతకం సాధించారు. వీరికి అభినందనలు .

కుమారి రమణీ ప్రియను అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపినందుకు గతేడాది జూన్ నెలలో విజయనగరం లో జరిగిన శిష్టకరణం జిల్లా సంఘం మహాసభలో ఆలిండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ సంఘం అధ్యక్షుల వారు ఘనంగా సత్కరించారు.






## ఫైనాన్స్ బ్రాంచ్ స్ట్రాటజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభం

భారతదేశంలో మరియు విదేశాలలో సాధారణ ప్రజలకు ఆరోగ్య బీమా మరియు టర్మ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందిస్తూ, విజయనగరంలో ప్రధాన కార్యాలయంతో 'ఫైనాన్స్ బ్రంచ్ స్ట్రాటజీస్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కంపెనీని స్థాపించిన మన శిష్టకరణం యువ పారిశ్రామికవేత్త, విజయనగరం పట్టణానికి చెందిన శ్రీ ఎ.టి. వరప్రసాద్ గారి కుమారుడు శ్రీ సాయికారున్ అరసాడ గారికి అభినందనలు.



Finance Brunch Strategies Pvt. Ltd.
Plot No 143, Balaji Nagar, Vizianagaram

As we close Financial Year 2024–2025, I take this moment to personally extend my heartfelt gratitude to each one of you who has been a part of our journey.

To our valued clients, partners, and well-wishers—*thank you for your trust and belief in us.*

This year has not just been about financial milestones or market movements; it has been about building lasting relationships and standing beside you in your most important life decisions. Your continued confidence in *Finance Brunch Strategies Pvt. Ltd.* has been the foundation of our growth and purpose.

What makes this journey truly meaningful is the responsibility you have entrusted us with—*protecting your families and securing your future.* Through our *health insurance and term insurance solutions,* we have had the privilege of helping you build a strong financial safety net. This is not just a service for us—it is a commitment to ensure that your loved ones remain protected, no matter what life brings.

At the same time, being a part of your financial planning journey—guiding you through investments, risk management, and long-term wealth creation—has been an honor we deeply respect.
Every plan we create is driven by a single goal: your financial security and peace of mind.

As we look ahead, our vision is clear and stronger than ever—to reach *more families, empower more individuals,* and continue delivering responsible, ethical, and impactful financial solutions. We aspire to extend our support to many more lives, helping them secure their future with confidence and clarity.

On a personal note, I want you to know that your trust is not something we take lightly. It motivates us every day to raise our standards, enhance our services, and remain committed to excellence.

Thank you once again for being an integral part of our journey.

Together, let us move forward into the new financial year with greater strength, deeper trust, and a shared vision of growth, protection and prosperity.

Warm regards,

Saikarun Arasada
**Saikarun Arasada**
CEO & Founder
Finance Brunch Strategies Pvt. Ltd.

WhatsApp: +91 7842494981 · Email: admin@financebranch.in · Website: www.financebranch.in

## ప్రతి పక్షం వెలువడే వార్తాపత్రిక 'అవర్ చైర్‌పర్సన్'

గత 21 సంవత్సరాలనుండి 'అవర్ చైర్ పర్సన్' అనే టైటిల్ తో ఒక పక్షపత్రికను శ్రీకాకుళం పట్టణం నుండి ప్రతి పక్షం పబ్లిష్ చేస్తున్నారు మన శిష్టకరణం సీనియర్ పాత్రికేయులు, వ్యవస్థాపకులు, సంపాదకులు శ్రీ ఆర్ వి పట్నాయక్ గారు. ఇందులో మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను, వార్తలను ఎక్కువగా వేస్తుంటారు. వీరికి అభినందనలు.




## నిష్ఠాతురాలైన ఉపాధ్యాయురాలి సన్మానం

విద్యార్థులు మరియు యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన ఒక హృద్యమైన, ఘనమైన వీడ్కోలు కార్యక్రమంలో, విశాఖపట్నం, NAD-1 లోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల పదవ తరగతి విద్యార్థులు శ్రీమతి మార్కొండ పట్నాయకుని అనురాధను సన్మానించారు.



రాయగడలోని వివిధ సంస్థలలో జూన్ 2003 నుండి బోధనా అనుభవం ఉన్న ఈమె, గత ఐదేళ్లుగా ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు హైస్కూల్ ఫిజిక్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. గణితం మరియు సైన్స్ బోధించడంతో పాటు, ఈమె సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, విద్యా & సహ పాఠ్య కార్యకలాపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అసెంబ్లీ, క్రమశిక్షణ మరియు పరీక్షలలో సీటింగ్ & విధానాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. హిందీ దివస్, వార్షికోత్సవం (ఇంగ్లీష్), మరియు సంస్కృత దివస్ వంటి బహుభాషా కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గానం మరియు ప్రసంగ కళలలో ప్రశంసలు అందుకున్నారు. CBSE పదవ తరగతి బోర్డు పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా సేవలందించారు మరియు అధికారిక సమావేశాల మినిట్స్‌ను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించారు.



# కీర్తి కిరీటాలు

## డాక్టర్ ఆర్ భీమరావు పేరు మీద అవార్డు ప్రదానం

"ఎర్ర గజ్జి రేణువులను బ్లాస్ట్ ఫర్నేస్-గ్రేడ్ పెల్లెట్లుగా ఉన్నతీకరించడానికి వినూత్న విధానాలు: ఒడిశాలో పారిశ్రామికీకరణ కోసం ఒక సుస్థిర ఇనుము తయారీ మార్గం" అనే శీర్షికతో ఆయన సమర్పించిన అత్యుత్తమ పత్రానికి గుర్తింపుగా, 19 ఏప్రిల్, 2026న, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, ఒడిశా రాష్ట్ర కేంద్రం, భువనేశ్వర్ లో జరిగిన 65వ వార్షిక సాంకేతిక సమావేశంలో శ్రీ శివకుమార్ అంగడి ఎల్ గారికి డాక్టర్ రఘుపాత్రుని భీమారావు అవార్డును ప్రదానం చేశారు.




## పిల్లల కథల పోటీ లో బహుమతి



తెలంగాణ సారస్వత పరిషత్తు పెద్దల కోసం నిర్వహించిన పిల్లల కథల పోటీ 2026 లో వచ్చిన 180 కథలలో 10 కథలను ఎంపిక చేయగా, అందులో బహుమతి పొందిన మన శిష్టకరణం బాల సాహిత్య రచయిత పార్వతీపురం కు చెందిన శ్రీ బెలగాం వెంకటేశ్వర పట్నాయక్ కి అభినందనలు తెలియజేద్దాం.

వీరు ప్రస్తుతం గణిత పాఠశాల సహాయకుడిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సిపురంలో పనిచేయు చున్నారు. ఇంతవరకు వీరి కథలు, గేయాలు, గేయకథలు పొడుపుకథలు సుమారు 800 ప్రచురణ జరిగాయి. హాయ్ బుజ్జీ ఈనాడులో వీరు రాసిన రెండు వందల కథల వరకు ప్రచురణ జరిగాయి.

## జనని సినిమాలో నవరస చంటి

నా రాబోయే స్వతంత్ర చిత్రం జీ (జనని) ట్రైలర్‌ను మీతో పంచుకోవడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. మీ అభిప్రాయాలు నాకు చాలా ముఖ్యం — దయచేసి సినిమా చూసి, మీ అభిప్రాయాన్ని కామెంట్లలో పంచుకోండి!


- రామ్‌ప్రసాద్ బండ్లుప్పి (నవరస ఛనాటి మాస్టర్)

https://youtu.be/VWjyvTan74w?si=nJcZfBYSr3ul3uI7




## మన్యంరాజా చిత్రంలో చంద్రశేఖర్

జానీ ఫైట్ మాస్టర్ ఆధ్వర్యంలో నూతనంగా తను దర్శకత్వం వహిస్తున్న మన్యం రాజా మూవీలో బెలగాం చంద్రశేఖర్ కు నటించే అవకాశం ఇచ్చారు.




## జేఎన్టీయూలో ఆచార్య బలివాడ లీలాకుమారికి ఘన సన్మానం

జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ), కాకినాడలో విశ్వవిద్యాలయ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలు (ఉన్నత విద్య) గా ఎంపికైన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగాధిపతి ప్రొఫెసర్ బలివాడ లీలాకుమారిని ఘనంగా సత్కరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ లు శాలువ, ప్రశంసా పత్రం, జ్ఞాపకలతో సత్కరించారు. లీలా కుమారి విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి, విద్యావేత్త బలివాడ మల్లేశ్వరరావు కుమార్తె కావడం విశేషం. యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి లీలాకుమారి అందిస్తున్న సేవలను యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విభాగాధిపతులు ప్రశంసించారు. ప్రొఫెసర్ లీలా కుమారిని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పోలుమహంతి జగన్మోహనరావు, బలివాడ మల్లేశ్వరరావు, కేంద్ర ఆర్థికశాఖ హిందీ సలహా మండలి సభ్యులు కోనే శ్రీధర్, నామ విజ్ఞానవేత్త వాండ్రంగి కొండలరావు తదితరులు అభినందించారు.




## ఇంటర్ టాపర్ సాయి అమృతకు కలెక్టర్ అభినందనలు

పార్వతీపురం పట్టణానికి చెందిన విద్యార్థిని చి. బెలగాం అమృత ఇంటర్మీడియట్ లో 987/1000 మార్కులు సాధించి ప్రతిభచూపింది. ఈ సందర్భంగా మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి పార్వతీపురం కలెక్టరేట్ లోనే ఆమెను పుష్పగుచ్చం తో సత్కరించి అభినందనలు తెలిపారు.





# కీర్తి కిరీటాలు

## AU శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీ రాజా రామ్మోహన్ రావు సన్మానం




ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని 22-4-2026 నాడు యూనివర్సిటీ లో జరిగిన ఒక కార్యక్రమం లో విశాఖపట్నం వాస్తవ్యులు మన శిష్ట కరణం ప్రముఖులు, ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అయిన శ్రీ కుప్పిలి రాజా రామ్మోహన్ రావు గారిని AU College of Engineering యొక్క Eminent Alumni గా గౌరవించి ఘనంగా సత్కరించారు.

వీరు 1961లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి అప్లైడ్ ఫిజిక్స్‌లో ఎం.ఎస్.సి. పట్టా పొందినప్పటి నుండి, పరికరాల రూపకల్పన మరియు అన్వేషణ పట్ల ఆయనకున్న అభిరుచి ఆయన వృత్తి జీవితానికి ఒక నిర్వచనం ఇచ్చింది. ఆయన ONGCలో జియోఫిజిసిస్ట్‌గా దశాబ్దాల పాటు పనిచేశారు. వెల్ లాగింగ్‌లోని అనేక అంశాలలో నైపుణ్యం సాధించి, 1995లో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసే ముందు భారతదేశం మరియు USSR అంతటా పనిచేశారు. పదవీ విరమణ ఆయనకు కొత్త అవకాశాలను మాత్రమే తెరిచింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం DSI కి కన్సల్టెంట్‌గా, అకడమిక్ కౌన్సెలర్‌గా మరియు ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా సేవ చేసేందుకు ఆయనకు అవకాశం లభించింది. క్షేత్రస్థాయి నుండి తరగతి గది వరకు, ఆయన విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి మరియు పెట్రోలియం అన్వేషణకు తనను తాను అంకితం చేసుకున్నారు.

## మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ లో చి. సంజనకి ఓటు వేయండి.




మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ .. పేజియంట్ 2026 లో పార్టిసిపేట్ చేస్తున్న మన శిష్ట కరణం యువ కిరణం సంజన శేఖరమంత్రి గారికి అభినందనలు తెలియజేద్దాం. వీరికి మీ ఓటు వేసి గెలిపించండి.

స్కోరింగ్ 2 ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిగణించబడుతుంది:

**Facebook:** Miss Grand International

(మీ ఓట్లు లెక్కలోకి రావాలంటే ఈ పేజీని తప్పక అనుసరించండి)

1 reaction (కేవలం ♡ మాత్రమే) = 5 పాయింట్లు

1 share = 1 పాయింట్

**Instagram:** @missgrandinternational

(మీ ఓట్లు లెక్కలోకి రావాలంటే ఈ ఖాతాను తప్పక అనుసరించండి)

మరియు ఈ పోస్ట్‌ను లైక్ (♡) చేయండి.

1 like = 6 పాయింట్లు

ఓటింగ్ ఏప్రిల్30 నుండి మే5, 2026 సాయంత్రం6:00 గంటల వరకు .బ్యాంకాక్ సమయం) అందుబాటులో ఉంటుంది)

## నాడు సర్వేపల్లికి, నేడు శిష్టకరణం మాస్టారుకి దక్కిన అరుదైన గౌరవం

ప్రఖ్యాత తత్వవేత్త, సుప్రసిద్ధ ఆచార్యుడు, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఆనాడు విద్యార్థుల పక్షాన ఎలాంటి అరుదైన అపూర్వమైన గౌరవం దక్కిందో అదే తరహాలో నేడు ఓ శిష్టకరణం ఉపాధ్యాయునికి దక్కింది.

శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం లయిదాం గ్రామానికి చెందిన మండల పరిషత్ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ బలివాడ వేంకటేశ్వర్లు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వేంకటేశ్వర్లు మాస్టారిని ఆయన ఇంటి వద్ద నుంచి పూల రథంలో కూర్చోబెట్టి, ఎండ తగలకుండా ఓ గొడుగును ఏర్పాటు చేసి, మార్గమధ్యంలో పూల వాన కురిపిస్తూ, జై జై నినాదాలు చేస్తూ, వీడ్కోలు సభా వేదిక వరకు పూర్వ విద్యార్థులే ఆ రథాన్ని లాగుతూ తీసుకుని వచ్చారు.

ఆయన ఉపాధ్యాయునిగా 28 ఏళ్ల పాటు, అందులో 18 ఏళ్లు స్వగ్రామమైన లయిదాంలోని పనిచేశారు. బడి పనివేళలకు గంట ముందే హాజరయ్యేవారు. పాఠశాల విడిచిపెట్టేటప్పుడు కూడా అదనంగా ఓ గంట సేపు పనిచేసేవారు. విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా, నైతిక సందేశమిచ్చే కథలను విధిగా చెప్పేవారు. అలాగే భగవద్గీత శ్లోకాలు, వాటి సారాంశాన్ని చెప్పేవారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు మధ్య ఎలాంటి సంబంధాలు ఉండాలో ఆయన చేతల్లో నిరూపించారు.సెలవు దినాల్లో గ్రామంలోని శివానంద ధర్మక్షేత్రంలో జరిగే సత్సంగ, తదితర కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఉద్యోగ పర్వం ముగిసినా, వేసవి సెలవుల అనంతరం పాఠశాలకు స్వచ్ఛందంగా హాజరై ఏవో కొన్ని తరగతులను బోధించనున్నట్లు తనకు జరిగిన సన్మాన సభలో ప్రకటించారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ ముచ్చట:

మైసూర్ విశ్వవిద్యాలయం మహారాజా కళాశాలలో తత్వ శాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్నప్పుడు 1921లో కలకత్తా విశ్వవిద్యాలయంలో మరో పెద్ద ఉన్నతోద్యోగానికి (వైస్ చైర్మన్)గా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎంపికయ్యారు. వీడ్కోలు సభ అనంతరం కలకత్తా బయలు దేరిన సందర్భంలో, విద్యార్థులు మున్నెన్నడూ లేని విధంగా రాధాకృష్ణన్ ఆచార్యున్ని రైల్వే స్టేషన్ వరకు తీసుకొని వెళ్లేందుకు



గుర్రపు బగ్గీని తీసుకుని వచ్చారు. గుర్రాలను పక్కన పెట్టి ఆ బగ్గీకి తాళ్ళు కట్టి తమ చేతులతో పట్టుకుని రైల్వే స్టేషన్ వరకు రాధాకృష్ణన్ జిందాబాద్ అంటూ నినదించి తీసుకుని వెళ్లారు. రాధాకృష్ణన్ జీవితంలో ఇదో మరపురాని ఉదంతం. వర్తమానంలో దాదాపు ఇదే తరహాలో బలివాడ వేంకటేశ్వర్లు మాస్టారికి లభించిన విలక్షణమైన ఈ గౌరవం మరొకరికి దక్కదేమో!

- విశ్లేషణ: వాండ్రంగి కొండలరావు, సీనియర్ జర్నలిస్ట్, పొందూరు.

# కీర్తి కిరీటాలు

## ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మెరిసిన మన శిష్టకరణ విద్యార్థులు

12-4-2025 నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మెరిసిన మన శిష్టకరణ విద్యార్థులు:

**ఫైనల్ ఇంటర్మీడియట్:**

1) 2502226914 (హాల్ టికెట్ నెం) బలివాడ ప్రజ్ఞ అమృత – 974/1000 ఏ గ్రేడ్

2) 2504239211 ఉరిటిమేఘన – 969/1000 ఏ గ్రేడ్

3) 2502211637 గార హేమవర్షిణి – 954/1000 ఏ గ్రేడ్

4) 2513210826 బలివాడ వెంకటసాయి రామ ఆకాష్ – 959/1000 ఏ గ్రేడ్

5) 2513215999 బలివాడ వెంకటసాయిలక్ష్మణ – 876/1000 ఏ గ్రేడ్

(వీరిద్దరూ విజయవాడకుచెందిన మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రథమ ఉపాధ్యక్షులు, ఏపి రాష్ట్ర బిజెపి ఓబిసిమోర్చా కోశాధికారి అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారి అబ్బాయిలు)

6) 2502212778 పక్కి శ్రీ హర్షిత్ – 945/1000 ఏ గ్రేడ్

7) 2504239470 డొంకాడ ధర్మరాజి చంద్రిక – 988/1000 ఏ గ్రేడ్

8)2501210311 రఘుపాత్రుని అనుదీప్ – 984/1000 ఏ గ్రేడ్

9) 2504229471 ముఠహరిరావు వెంకటనిఖిల్ – 951/1000 ఏ గ్రేడ్

10)2501213270 కళ్ళేపల్లి మనీషా – 969/1000 ఏ గ్రేడ్

11) 25042122653 బలివాడ జ్యోతిభాస్కర్ – 987/1000 ఏ గ్రేడ్

12)2504230245 కొట్టిశ పావని – 921/1000 ఏ గ్రేడ్

13)2502228422 నిడగంటి హర్షిత 967/1000ఏ గ్రేడ్

14) 2504217865 సిర్లాం తేజస్విని 979/1000 ఏ గ్రేడ్

15) 2504242241 భానూరు వేద హర్ష 985/1000 ఏ గ్రేడ్

16) మానాపురం శివత్రయని పట్నాయక్ – 935/1000 ఏ గ్రేడ్

17) 2501213594 బెహరా అనీష్ 896/1000 ఏ గ్రేడ్

18) 2512220214 పోలుమహంతి కార్తికేయ – 961/1000 ఏ గ్రేడ్

19)2502228930 పట్నాయకుని హనీషా 906/1000 ఏ గ్రేడ్

20) 2503210372 డొంకాడ రోహిత – 974/1000 ఏ గ్రేడ్

21)2504223493 పట్నాయకుని సాయిసంజన 964/1000 ఏ గ్రేడ్

22)2513227488 శేఖరమహంతి శ్రీనాగయోగిత్ 938/1000 ఏ గ్రేడ్

23)2503213775 బుక్కూరు ఆకాశ్ 940/1000 ఏ గ్రేడ్

24) 2513231479 బలివాడ వెంకటసాయిహిమజ 921/1000 ఏ గ్రేడ్

24) 2512216284 డొంకాడ సూర్యగాయత్రిప్రియభాంధవి – 972/1000 ఏ గ్రేడ్

25)2504230171 మంత్రి ద్రాక్షాయణి సాయి శ్రీరిక – 985/1000 (state 4th rank) – ఏ గ్రేడ్

26) 2503210860 యెల్లుమహంతి వైష్ణవి – 963/1000 ఏ గ్రేడ్

27) 2502226042 బలివాడ పూజాంబిక – 946/1000 ఏ గ్రేడ్

**ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్:**

1) 2502128438 కుప్పిలి నేహా – 447/470 ఏ గ్రేడ్

2) 2503116990 బెలగాం సాయి అమృత – 454/470 ఏ గ్రేడ్

3) 2504144046 రఘుపాత్రుని ప్రఖ్యాతి – 465/470 ఏ గ్రేడ్

4) 2502124970 త్యాడ నీహారిక 459/470 ఏ గ్రేడ్

5) దీక్షిత సత్యగౌరి – 434/470 – ఏ గ్రేడ్

6) 2504117365 మధుశ్రీ మరువల్లి – 455/470 ఏ గ్రేడ్

7) 2504140379 పాల్తేరు తిరుపతి నిఖిల్ – 455/470 ఏ గ్రేడ్

8) తట్టికోట సాహిత్య – 489/500 HEC GROUP STATE FIRST Rank

9) గొడబ పూజ – 410/440 ఏ గ్రేడ్

10) లావుడి చాణుక్య – 455/470 ఏ గ్రేడ్

చక్కని ప్రతిభ కనపరచిన మన శిష్టకరణ విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేద్దాం – వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేద్దాం

హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.

పోలుమహంతి ఉమామహేశ్వరరావు

అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం

## తెలంగాణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన చి గాయత్రి

హైదరాబాద్ కు చెందిన మన శిష్టకరణం ఆణిముత్యం, సీనియర్ ఇంటర్ విద్యార్థిని చి కుప్పిలి గాయత్రి వర్ధిని తెలంగాణ రాష్ట్రం 2026 ఇంటర్మీడియట్ (MEC Group) పరీక్ష ఫలితాలలో 991/1000 మార్క్స్ తెచ్చుకుని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది అని తెలుపుటకు సంతోషించుచున్నాము.

ఈమె శ్రీమతి కుప్పిలి సంధ్యశ్రీ మరియు శ్రీ కుప్పిలి గోపీనాథ్ గార్ల ముద్దుల కుమార్తె. ఈమెకు అభినందనలు తెలియజేద్దాం.




## ట్రైబ్ 64 ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో రాణించిన చి. సాయి వెంకట్

01.03.2026న తెలంగాణ చెస్ అకాడమీ నిర్వహించిన ట్రైబ్ 64 ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో, శ్రీకాకుళం జిల్లాకు చెందిన B.Tech పట్టభద్రుడు చి. కుప్పిలి సాయి వెంకట్ ప్రదర్శించిన అత్యుత్తమ ప్రతిభకు గాను, ఆయనను అభినందిద్దాం. ప్రశంసనీయమైన 4/6 స్కోరుతో, బలమైన పోటీదారుల మధ్య ఆయన 8వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.





## సంపాదకీయం

### వేలెత్తి చూపే వేళ ...

సమస్త కుల బంధువుల కు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ప్రస్తుత రెండు రాష్ట్రాల్లో ప్రతిభ కనిపరిచి, విజయం సాధించిన కుల విద్యార్ధిని విద్యార్థులకు, తల్లితండ్రులకు లేఖ తరుపున మన:పూర్వక అభినందనలు.

ప్రతి సంవత్సరం ఇంటర్, 10th రిజల్ట్స్ వచ్చినప్పుడు మనవారి ప్రతిభాపాటవాలను మెచ్చుకోక తప్పదు. పోతేవారికి ప్రతిభ పురస్కారాలు స్టేట్ అసోసియేషన్ లేదా ఇంతకుముందు రెండుసార్లు ఐస్కా తరుపున ఇచ్చినట్లు ఇస్తే విద్యార్థుల కు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంవత్సరాలు గడచి పోతున్నాయి..మధ్యస్థ మార్కుల తో ఉన్న మనవారికి ఓబీసీ ఎంతైనా అవసరం . వీరికి ఇలాంటి సమయంలో పై చదువుల కు, ఉద్యోగాలకు ఉపయోగబడేది .

ఇక నేటి మాట లో మనము తప్పులెంచువాడు తమ తప్పుల ఎరగరు.. కొద్దిగా అవలోకనము చేద్దాము.

మనిషి జీవితం సంబంధాల మీదే నిలబడింది. మన మాట, మన ప్రవర్తన, మన స్పందన ఇవన్నీ కలిసి మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి. కానీ ఒక చేదు నిజం ఏమిటంటే...మనం తరచూ ఇతరుల తప్పులను మాత్రమే చూస్తాం, మన తప్పులను మాత్రం చూసుకోము, పట్టించుకోము, మన బతుకులన్నీ గురువింద గింజ మాదిరి.

ఒక సత్యాన్ని మనం మర్చిపోతాం .. మన వేలు ఒకటి ఎదుటివారిపై ఉంటే, మిగతా మూడు వేళ్లు మనవైపు చూపిస్తాయి అనేది అందరికీ తెలిసిన సత్యం.

మన పెద్దలు చెప్పిన ఒక చిన్న సత్యం ఉంది: "ఏమి నాటితే అదే కోత."

మనం ద్వేషం నాటితే ద్వేషమే వస్తుంది. మనం గౌరవం ఇస్తే గౌరవమే వస్తుంది. మన మాటల్లో కఠినత్వం ఉంటే, మన జీవితంలో కూడా అదే కఠినత్వం ఎదురవుతుంది. అందుకే, మనం ఇచ్చేదే తిరిగి మనకే వస్తుందని గుర్తుంచుకోవాలి. ఆత్మపరిశీలన – నిజమైన బలం. విమర్శించడం చాలా సులభం. కానీ మన తప్పును ఒప్పుకోవడం చాలా గొప్ప విషయం.

మన జీవితంలో శాంతి కావాలంటే ఒక చిన్న సత్యం గుర్తు పెట్టుకోవాలి. "నువ్వు ఏమిస్తే అదే నీకు వస్తుంది. మన మాటలో మాధుర్యం ఉంటే, మన జీవితం సంతోషంతో నిండిపోతుంది. మన హృదయంలో క్షమాభావం ఉంటే, ప్రపంచం మనకు మనవారిలా అనిపిస్తుంది. వేలెత్తి చూపే ముందు... ఒక్కసారి మన హృదయాన్ని అడుగుదాం.

ముఖ్యముగా మన కులం లో ఎవరు ఏమైనా సత్కారం గానీ, కొత్త కార్యక్రమం గానీ చేస్తే వేలెత్తి తప్పులు చూపేవారు ఉన్నారు. తప్పకుండా తప్పులు చెప్పాలి, అదే భవిష్యత్తు కార్యక్రమాలకు బంగారుబాట. కానీ మొబైల్, వాట్సాప్ లు చేతిలో ఉన్నాయి కదా అని వేలెత్తి చూపిస్తే మానవ సంబంధాలు కరువు అయిపోతాయి. అలా చాలా సభ్యుల ను కోల్పోవడం మనము చూస్తున్నాము.

అలా అందరం శక్యము గా, హుందా గా వ్యవహరిస్తే మన లో సఖ్యత ఎంతో దూరం లో ఉండదు.

సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు.

*- జున్నుమహంతి వెంకట చంద్రబాబు.*

## ముఖాముఖీ

### నేర్చుకోండి, నిబద్ధత చూపండి, అనుసంధానమై ఉండండి

***తట్టికోట @బ్యాంక్ ఆఫ్ అమెరికా ఉన్నతాధికారులు... లేఖ మరింత లోతుగా పరిశోధించడానికి ఇదొక ఆసక్తికరమైన ఆధారం. భారతదేశ ఆర్థిక రాజధాని అయిన ముంబైలో, రిస్క్ మేనేజ్‌మెంట్ మోడల్ మరియు దాని ధ్రువీకరణపై తీరిక లేకుండా పనిచేస్తున్న ఒక యువతి మాకు తారసపడ్డారు. మా జోక్యం ఎంతో ఆనందాన్ని కలిగించింది మరియు మన పాఠకులకు ఆసక్తికరంగా ఉండే ఒక సంభాషణను ప్రారంభించింది. కొద్ది కాలంలోనే ఆమె సహాయ ఉపాధ్యక్షురాలి పదవికి ఎదిగారు. నేర్చుకోవాలనే ఆమె దృఢ సంకల్పం, నిబద్ధత, భవిష్యత్తుకు అనువుగా ఉంటూ అందరితో సంబంధాలు కొనసాగించాలనే ఆమె తపనను అర్థం చేసుకోవడం ఒక ఆసక్తికరమైన విషయం. అవును, ఆమె శ్రీమతి తట్టికోట శ్రీ రజిత. మా సంభాషణ కొనసాగింది.***

***దయచేసి మీ విద్యా మరియు వృత్తి ప్రస్థానాన్ని మాతో పంచుకోండి.***

నేను 2016లో హైదరాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుండి MEC (గణితం, అర్థశాస్త్రం మరియు వాణిజ్యం)లో నా 11వ మరియు 12వ తరగతి పూర్తి చేసి, ఆ తర్వాత కలబుర్గిలోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కర్ణాటకకు వెళ్లి అర్థశాస్త్రంలో బి.ఎ. (ఆనర్స్) అండర్-గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. నేను 2021లో చెన్నైలోని మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (MSE) నుండి PGDM రీసెర్చ్ అండ్ బిజినెస్ అనలిటిక్స్‌లో నా పోస్ట్-గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను.

MSEలో ఎకనామిక్స్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ పుష్పా ఎం సవదత్తి గారు, ఆలోచనలు కేవలం సహజంగా వచ్చేవి మాత్రమే కాదని, అవి డేటా మరియు ఆధారాలపై ఆధారపడి ఉంటాయని నాకు తెలియజేశారు. ఆమె బోధనా నైపుణ్యాలు నన్ను బ్యాంక్ ఆఫ్ అమెరికాలో సరైన మార్గంలో నడిపించాయి. అక్కడ నేను కార్పొరేట్ ట్రెజరీ మరియు కన్స్యూమర్ బ్యాంకింగ్‌లో ఉపయోగించే మోడల్‌లను ధృవీకరిస్తూ, మోడల్ రిస్క్ మేనేజ్‌మెంట్‌పై పని చేస్తున్నాను.

ప్రపంచం డేటా వైపు పయనిస్తోందని, నేను అర్థవంతంగా ఎదగాలంటే ఆచరణాత్మకమైన, భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మా నాన్నగారు బలంగా నమ్మేవారు. ఆ తర్వాత నేను తీసుకున్న నిర్ణయాలలో ఆయన దార్శనికత కీలక పాత్ర పోషించింది. వెనక్కి తిరిగి చూసుకుంటే, అది నా జీవితంలో తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాలలో ఒకటిగా నిలిచింది.

బ్యాంక్ ఆఫ్ అమెరికాలో, నేను నాలుగున్నర సంవత్సరాలలోనే అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (AVP) స్థాయికి ఎదిగాను, ఈ క్రమంలో పెరుగుతున్న బాధ్యతలను మరియు మరింత సంక్లిష్టమైన పోర్ట్‌ఫోలియోలను చేపట్టాను.

***మీ కెరీర్‌లో రాణించడానికి మీరు ఏ నైపుణ్యాలను సంపాదించుకున్నారు?***

నేను మోడల్ రిస్క్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తాను, కార్పొరేట్ ట్రెజరీ మరియు కన్స్యూమర్ బ్యాంకింగ్ నిర్ణయాలలో ఉపయోగించే డేటా-ఆధారిత సాధనాలు మరియు ఫ్రేమ్‌వర్క్‌లను ధృవీకరిస్తాను. దీనికి గణితం, గణాంకాలు మరియు మెషిన్ లెర్నింగ్‌లో బలమైన పునాదితో పాటు, US మరియు EU నియంత్రణ మార్గదర్శకాలు మరియు మోడల్ మూల్యాంకన పద్ధతులపై పరిజ్ఞానం అవసరం. నేను ప్రధానంగా డేటాను విశ్లేషించడానికి, ధృవీకరణ ప్రక్రియలను బలోపేతం చేయడానికి మరియు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి మద్దతు ఇవ్వడానికి పైథాన్, R మరియు SQL ఉపయోగిస్తాను.

***మీరు సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారా?***

బ్యాంక్ ఆఫ్ అమెరికా ద్వారా, నేను ప్రతి సంవత్సరం ESG మరియు సామాజిక కార్యక్రమాల కోసం సుమారు 50 గంటలకు పైగా సమయాన్ని కేటాయిస్తాను. ఇది నా రోజువారీ పని నుండి బయటకు వచ్చి, మరింత అర్థవంతమైన దానిలో భాగమయ్యే అవకాశాన్ని నాకు ఇస్తుంది. నేను అనుదీప్ ఫౌండేషన్‌లో ఈవెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాను. ఇక్కడ నా పాత్ర, విద్యార్థులకు వారి వృత్తికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సెషన్‌లను నిర్వహించడం కోసం ఎన్జీవో, బ్యాంకు మరియు వాలంటీర్ల మధ్య సమన్వయం చేయడం.



దీంతో పాటు, నేను ఆహారం, దుస్తులు మరియు స్టేషనరీ విరాళాల సేకరణ, పారిశుధ్య కార్యక్రమాలు, విత్తనాలు నాటే కార్యకలాపాలు, ఇంకా చెవిటి మరియు అంధుల కోసం అభ్యాస మరియు ఇంద్రియ కిట్‌లను తయారు చేయడం వంటి ఇతర కార్యక్రమాలలో కూడా పాలుపంచుకున్నాను.

***మీరు మన సమాజంలోని యువతకు ఏమైనా చెప్పాలనుకుంటున్నారా?***

నేను నేర్చుకున్న ఒక విషయం ఏమిటంటే, మనలో చాలామంది 'ఇది నాకు సరిపోదు' లేదా 'ఈ పని నేను చేయలేను' అని అనుకుంటూ, విషయాలను చాలా తొందరగా పక్కన పెట్టేస్తాం. వాస్తవానికి, చాలా నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. మీరు ఎక్కడ మొదలుపెట్టారు అన్నది కాదు, ఒక విషయాన్ని అర్థం చేసుకునేంత కాలం దానితో నిలబడటానికి మీరు సిద్ధంగా ఉన్నారా లేదా అన్నదే తేడాను చూపిస్తుంది.

అలాగే, సంప్రదించడానికి మరియు మార్గదర్శకత్వం అడగడానికి సంకోచించకండి. మీరు నాతో ఇమెయిల్ ద్వారా కనెక్ట్ అవ్వవచ్చు, మరియు మీలాంటి రంగాలలో పనిచేస్తున్న మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో మాట్లాడమని నేను మిమ్మల్ని గట్టిగా ప్రోత్సహిస్తాను. సంభాషణలు జరపడం, ప్రశ్నలు అడగడం మరియు మీ సందేహాలను నివృత్తి చేసుకోవడం వంటివి మీరు ఏ దిశలో వెళ్లాలనుకుంటున్నారో అర్థం చేసుకోవడానికి నిజంగా సహాయపడతాయి.

| | |
|---|---|
| తండ్రి | : ప్రొఫెసర్ రవి కుమార్ తట్టికోట |
| తల్లి | : శ్రీమతి శ్రీదేవి తట్టికోట |
| భర్త | : ఆకాష్ గుప్తా |
| స్వస్థలం | : కాకినాడ, ఆంధ్రప్రదేశ్ |

***మిమ్మల్ని ప్రేరేపించేవారు ఎవరని మీరు చెబుతారు?***

మా నాన్నగారి దృఢ సంకల్పం నాకు ఎల్లప్పుడూ ముందుకు సాగడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది, అందుకే అప్పగించిన పనులను పూర్తి చేయడానికి నేను ఎప్పుడూ ఒక మార్గాన్ని కనుగొంటాను. అదేవిధంగా, నా గురువు డాక్టర్ పుష్పా సవదత్తి గారు భావనలపై దృష్టి కేంద్రీకరించి, ఆపై విద్యా విషయాలకు అతీతంగా ఆలోచించేలా నాకు నేర్పిన తీరు, ఈ రోజు నన్ను కార్పొరేట్ ప్రపంచంలో నిలదొక్కుకునేలా చేసింది. ఎంఎస్ఈలోని నా ప్రొఫెసర్, డాక్టర్ రాకేష్ నిగమ్ గారు, గణిత శాస్త్ర భావనలు వాస్తవ ప్రపంచానికి ఎలా అనుసంధానమై ఉన్నాయో నాకు అర్థమయ్యేలా చేశారు, అది నా అభ్యాస దృక్పథాన్ని పూర్తిగా మార్చేసింది.

***లేఖ గురించి ఏమైనా వ్యాఖ్యలు ఉన్నాయా?***

నాకు, మన మూలాలతో అనుసంధానమై ఉండటానికి లేఖ ఒక సరళమైన ఇంకా అర్థవంతమైన మార్గంలా అనిపిస్తుంది. మన తీరికలేని జీవితాల నడుమ, ఇది సమాజంలోని కథలను, వ్యక్తులను, ప్రయాణాలను వ్యక్తిగతంగా, వాస్తవికంగా అనిపించే రీతిలో ఒకచోట చేర్చుతుంది. తెలిసిన పేర్లను, అనుభవాలను చూడటం ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది; మీరు ఎల్లప్పుడూ చురుకుగా పాలుపంచుకోకపోయినా, మీరు కూడా ఒక పెద్ద వ్యవస్థలో భాగమని ఇది మీకు గుర్తు చేస్తుంది.

***తన విజయానికి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఘనతను ఆపాదించే శ్రీమతి రజిత, తన నైపుణ్యాలున్న రంగంలో అవసరమైన వారికి సహాయం చేయడానికి లేదా మార్గనిర్దేశం చేయడానికి కూడా సుముఖంగా ఉన్నారు. ఆమె స్వతహాగా మన సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకోనప్పటికీ, భవిష్యత్తులో ESG కార్యకలాపాలతో పాటు ఆమె మనతో అనుబంధం ఏర్పరచుకోవచ్చు. ఆమె చేపట్టిన అన్ని కార్యక్రమాలు మరియు కలలు నెరవేరాలని లేఖ ఆకాంక్షిస్తోంది.***

*--- ఇంటర్వ్యూ చేసినవారు మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## శిష్టకరణాలం... శ్రేష్టకరణాలం...

సామర్థ్యం మా బలం,
సత్యం మా మార్గం,
లౌక్యం మా ఊపిరి,
మాయా మర్మం మాకు తెలియదు,
అదే మాకు శాపం.
కరణాలలో శ్రేష్టులం మేము,
శిష్ట కరణాలం, శ్రేష్టకరణాలం||

గిడుగు గారికి విద్యనేర్పాం
పురాణాల ప్రతులు వ్రాశాం
చక్రవర్తుల వారసులను నిర్ణయించాం.
కథలు రాశాం, కావ్యాలను లిఖించాం||

ఆనకట్టల మేస్త్రీలం
వైద్యం, విద్యా, పాలనా గరిమ
మా స్వంతం||

గ్రామాలను పాలించాం,
తగువులకు తగవరులం,
కజ్జాలను సాగనీయలేదు.
ఉమ్మడి ఆస్తులు చెదరనీయలేదు.||

మరి మనం ఎక్కడ పొరపడ్డాం!!
పాలనలో వాటాలేదు;
సమాజంలో గర్తింపులేదు.
కులాల పరుగు పందెంలో
వెనుకపడ్డామెందుకు?
సంఖ్యాబలం కారణమా
అధికారమున్నప్పుడు
దోచుకో లేని దౌర్భాగ్యమా?||

కరణాలలో శ్రేష్టులంమేము,
శిష్ట కరణాలం, శ్రేష్టకరణాలం|

సామర్థ్యం మా బలం,
సత్యం మా మార్గం,
లౌక్యం మా ఊపిరి,
మాయా మర్మం మాకు తెలియదు,
అదే మాకు శాపం.
కరణాలలో శ్రేష్టులంమేము,
శిష్ట కరణాలం, శ్రేష్టకరణాలం||

*ఉరిటి చంటిబాబు, - విశ్రాంత SBI చీఫ్, హైదరాబాద్*

## మీరు ఒకరినుండి సాయం తీసుకుంటున్నారా?లేదా?

మీరు మీరు ఒకరినుండి సాయం తీసుకుంటున్నారా? మీరెంత గొప్పవారయినా సరే సమాజంలో ఉన్న వ్యక్తులనుండి సాయాన్ని కోరాలి, తీసుకోవాలి. నాకెవరి సాయం అక్కరలేదు అంటే మీరు వ్యక్తిగా పతనమైనట్టే. మీకు ఒకరిసాయం అక్కరలేదంటే మీరుకూడా ఎవరికి సాయంచేయకూడదనే ఉద్దేశంతో ఉన్నట్టే. ఈ గుణంవలన చాలా అనర్థాలుంటాయి. మానవుడు సంఘజీవిగా ఉండడంవలననే ఇంత అభివృద్ధిని సాధించాడు. పొరుగువారు, బంధువులు, సహోద్యోగులు, పిల్లలు, జీవిత భాగస్వామి, పై అధికారులు లేదా స్నేహితుల నుండి సహాయాన్ని స్వీకరించడమే అభివృద్ధిచక్రానికి మొదలు. దాని తరవాత మీరూ సాయంచేయడం, కృతజ్ఞత తెలపడం జరుగుతాయి. ప్రతి వ్యక్తీ కృతజ్ఞతను తెలపడం నిరంతరం చేయాలి అంటే సాయం తీసుకుంటేనే తెలపగలరు. ఎంత ఎక్కువగాకృతజ్ఞతలు తెలిపితే అంత మేలు మీకు జరుగుతుంది.

వృద్ధాప్యంలో మీకు సాయంచేసిన వారందరూ మీకు దగ్గరలోనే ఉంటారు. జీవితం ఆనందంగా సాగుతుంది. సాయం తీసుకోకపోతే ఒంటరిచావును కొనితెచ్చుకుంటారు. మోసేవాళ్ళుకూడా కరవవుతారు. కాబట్టి తప్పక సాయం తీసుకుంటుండండి.

సాయం తీసుకోకపోవడానికి కారణాలు మీకుండవచ్చు. చిన్నచూపు చూస్తారేమో, సాయం చేసేవాడు మోసంచేస్తాడేమో, అశుభ్రంగా, జబ్బుతో ఉంటాడేమో, సాయమడిగితే తిరస్కరిస్తాడేమో. అన్నింటికీ మించి "నేను ఎవరికీ ఎటువంటి సాయం చేసే స్థితి లో లేను. అందుకే ఎవరి సాయమడగను." కానీ మీరు సాయం చేసే స్థితిలో లేకపోయినా సాయం తీసుకోవచ్చు. అది ఇంకా గొప్పది. రాను రాను మీరూ వేరేవారికి సాయపడతారు.

ఇలాంటి అనుమానాలేమీ పెట్టుకోవద్దు. సాయంచేయడానికి ముందుకి వచ్చాడంటే వాడు మంచివాడనే అర్థం. అనుమానాలు సంకుచితత్వాన్ని చూపుతాయి. సాటిమనుషులకన్నా పెంపుడు జంతువులపైన ఆధారపడడం ఎక్కువవుతుంది. ఆ పరిస్థితి రానివ్వకండి. ఈ రోజునుండే మీ భార్యను చక్కని టీ చేసి ఇమ్మనండి, మీ బాబుని బ్యాంకు చలానా నింపి ఇమ్మనండి. పక్కింటివాని స్కూటర్ అడగండి, వాడి పెట్రోలు కొట్టించి ఇవ్వండి. ఇచ్చి పుచ్చుకోవడం కన్నా పుచ్చుకుని ఇవ్వడం గొప్పదని తెలుసుకోండి. ఇది మొదలెడితే వెంటనే మీ జీవితం ఆనందమయమవుతుంది. ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు ఉన్నవారు, రిజిడ్ గా సాయం అడగడానికి జంకేవారు, అసలు తీసుకోను అనేవారు వారి ప్రవర్తనను మార్చుకోవాలి..

*–సదాశివుని లక్ష్మణరావు*

## 2027 జనాభా గణనపై సమాచారం

కేంద్ర ప్రభుత్వ జనగణన నోటిఫికేషన్ ప్రకారం, మీరు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో స్వీయ గణన కోసం నమోదు చేసుకోవచ్చు.

స్వీయ గణన అనేది భారతదేశంలో ఒక డిజిటల్, స్వచ్ఛంద మరియు సురక్షితమైన ఆన్‌లైన్ సేవ. ఇది గణన అధికారి సందర్శనకు ముందే, కుటుంబాలు తమ గృహ మరియు వ్యక్తిగత వివరాలను నేరుగా అధికారిక జనగణన పోర్టల్‌లో నింపడానికి అనుమతిస్తుంది. ఈ సదుపాయం కుటుంబ డేటాను డిజిటల్‌గా సమర్పించడానికి 15 రోజుల గడువును అందిస్తుంది.

– AP: 16/4 నుండి 30/4/26 వరకు
– తెలంగాణ: 26/04 నుండి 10/5/26 వరకు

స్వయం గణన తప్పనిసరి కాదు, అది ఐచ్ఛికం. ఇందులో కులం మరియు కుటుంబ సభ్యుల వివరాలు చేర్చబడవు.

మీ సెన్సస్ వివరాలను ఆన్‌లైన్‌లో త్వరగా & సురక్షితంగా పూర్తి చేయండి:

https://se.census.gov.in

సరళమైన దశలు:

– మొబైల్ నంబర్ & OTPతో లాగిన్ చేయండి
– మీ స్థానాన్ని ఎంచుకోండి
– మ్యాప్‌లో మీ ఇంటిని గుర్తించండి
– ఇంటి వివరాలను పూరించండి
– సబ్మిట్ చేసి మీ SE రిఫరెన్స్ IDని పొందండి

ముఖ్యమైనది:

మీ SE IDని భద్రంగా ఉంచుకొని, ఎన్యూమరేటర్ మీ వద్దకు వచ్చినప్పుడు వారితో పంచుకోండి. తర్వాత వారు మిగిలిన వివరాలను (కులం మొదలైనవి) నమోదు చేస్తారు.

క్షేత్రస్థాయి ధృవీకరణ: 16 ఏప్రిల్ – 15 మే 2026

(ధృవీకరణ కోసం / స్వీయ గణన పూర్తి చేయని పక్షంలో గణన అధికారులు గృహాలను సందర్శిస్తారు)

100% గోప్యమైనది & సురక్షితమైనది

– మీ స్వీయ గణనను పూర్తి చేయండి.
– బాధ్యతగల పౌరుడిగా ఉండండి


भारत का राजपत्र
The Gazette of India
EXTRAORDINARY
NEW DELHI, WEDNESDAY, JANUARY 7, 2026/PAUSHA 17, 1947

# ఆలంబన క్షేత్రం

## భాసురి సేవా సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు





స్థానిక విశాఖ కంచరపాలెం మెట్టు సమీపాన నివసిస్తున్న శ్రీమతి కరకవలస రమాదేవి తన భర్త కరోనా టైంలో చనిపోయారు.. పిల్లలు 2 దివ్యాంగులు మరియు అంగవైకల్యులు. ఇద్దరు కూడా మంచానికే పరిమితమై ఉన్నారు. అచ్చుట పరిస్థితిని చూసిన నాకు మనస్సు చలించి వేసింది. వారి పరిస్థితిని చూసి వారికి మా భాసురి సేవా సంఘం ద్వారా 2 నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు ఆ కుటుంబానికి అందజేయడమైనది. ఈ సేవా కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు. "మానవ సేవయే మాధవ సేవ."

*- బాసూరి శ్రీనివాసరావు*

## నిరుపేదలకు అండగా ‘మేమున్నాం సేవా సంస్థ’ ఉంటుంది తోడుగా




కృష్ణాజిల్లా పెడన పట్టణం ఒకటవ వార్డు కొత్త కాలనీలో నివాసముంటున్న సూరవరపు పేరయ్య రిక్షా కార్మికులు గత కొన్ని రోజుల నుండి ముక్కు సంబంధిత దీర్ఘ కాలిక అనారోగ్యం కారణం చేత బాధపడుతున్నారని తెలుపగా, తక్షణ సహాయం అందించే ‘మేమున్నాం సేవా సంస్థ’ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో కొంత ఉపశమనం మేరకు సహాయ చర్యలలో భాగంగా మందుల కొరకు రూ 5000/- నగదు మరియు రెండు నెలలకు సరిపడా పచారి సరుకులు పేషెంట్ కుటుంబ సభ్యులకు అందించి మనోధర్యం కల్పించడం జరిగింది.

## శిష్టకరణ మానసిక దివ్యాంగ కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాఖపట్నం కంచరపాలెంలో ఒక నిరుపేద శిష్టకరణ కుటుంబాన్ని శిష్టకరణ సంఘం ఏపి రాష్ట్ర అధ్యక్షులు అక్కుమహంతి రాజా పరామర్శించి, సంఘం తరపున కొంత ఆర్థిక సాయం అందించారు. ఇంటి యజమాని కరకవలస సీతారామస్వామి గత కరోనా మహమ్మారికి బలైపోగా... పిల్లలు సుధాకర్ (26), కుమార్తె లావణ్య (23) లు అంధత్వంతోపాటు మాటలు కూడా పలకలేని మానసిక వికలాంగులు. సుధాకర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో కూడా బాధపడుతున్నాడు.

తల్లికి, కుమార్తె కు కనీస మొత్తంలో కొంత పెన్షన్ అందుతున్నా అది వారి మందులకే సరిపోవడం లేదని తల్లి రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. విషయం గ్రహించిన రాజా స్థానిక ఎమ్మెల్యే గుణబాబు సహకారంతో ప్రభుత్వం నుంచి పూర్తి ఆర్థిక, సంక్షేమ సహాయం అందేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు, శిష్టకరణ టీడీపీ సాధికార సమితి సభ్యురాలు చక్రమహంతి కవిత, ప్రతాపరావు శ్రీను, దదిరావు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ కనక రాజు అరికతోట విరాళాలు

1) డా. అరికతోట కనకరాజు, Rtd. ప్రొఫెసర్, AGC, నైరా శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం, కామేశ్వరినగర్, అరసవిల్లి, శ్రీకాకుళం నిర్మాణం కోసం ఆలయ కమిటీకి రూ 5000/_ విరాళం అందించారు.


శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక ఆలయం
అభివృద్ధి కొరకు విరాళములు
364 కామేశ్వరినగర్ కోలని, అరసవల్లి, శ్రీకాకుళం
నెం: రశీదు తేది 25/03/26
దాత పేరు : Arikathota Kanakaraju garu
చిరునామా : c/o Arun Kumar garu, A.O
అక్షరాల : five thousand only
ఆలయ అభివృద్ధి కొరకు విరాళముగా యిచ్చినందున ముట్టినది.
రూ॥ 5000/-
పుచ్చుకున్న వారి సంతకం

2) దండివీధిలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరాన్ని డాక్టర్ ఆరికతోట కనకరాజు సందర్శించి, ఆలయ కమిటీకి రూ.5వేలు విరాళం అందించారు. 2025 అక్టోబరు 25న మందిరంలో శ్రీ సీతారామ స్వయంవరం, ఇతర విగ్రహాల ప్రతిష్ట జరిగింది. ఈ ఏడాది మార్చి 27న శ్రీ సీతారామ కల్యాణం, తర్వాత అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కనకరాజుతో పాటు ఆయనస్నేహితుడు కుప్పిలి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## శివ తేజ కార్యకలాపాలు

- లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం.శివతేజ పట్నాయక్

1) నిత్యావసర సరుకులు అందించిన సిక్కోలు సైనికుడు



స్థానిక మండల వీధికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి, అరసవల్లి వాస్తవ్యులు నరసింహ, నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం మాట్లాడుతూ సైనికుడిగా దేశానికి సేవ చెయ్యటం నా అదృష్టమని, ఇప్పుడు సమాజ సేవలో నా వంతు సహాయ, సహారాలను అందిస్తానని తెలిపారు. నగరానికి చెందిన సామాజిక సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయక్ బృందంతో కలిసి, నిర్విరామ సామాజిక సేవలు కొనసాగిస్తానన్నారు. ఈ రోజు నా జన్మదినం సందర్భంగా, శివతేజ కోరిక మేరకు, ఒక పేద కుటుంబానికి అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు.


2) జీవితంలో డబ్బు పోతే సంపాదించు కోవచ్చుగాని, ఆరోగ్యం పోతే సంపాదించ లేకపోవచ్చుని, అసలైన సంపదంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటమేనని, ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏటా ఏప్రిల్ 7న జరుపుకుంటారని, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపన (1948) జ్ఞాపకార్థమన్నారు. ప్రజారోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా అందరూ ముందుకువెళ్లాలని, "టుగెదర్ ఫర్ హెల్త్.. స్టాండ్ విత్ సైన్స్" ఈనాటి సంకల్పమన్నారు.


సంపూర్ణ ఆరోగ్యమే అసలైన సంపద: శివతే
(జయంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)
జీవితంలో డబ్బు పోతే సంపాదించుకోవచ్చుగాని, ఆరోగ
పోతే సంపాదించలేకపో వచ్చుని, అసలైన సంపదంటే సంపూ
ఆరోగ్యంతో ఉండటమేనని, సామాజిక సేవకులు, లయన్స్
శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయ
అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భం
మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మంగళవా

3) రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా ఆలోచనలకు సలాం అని, సామాన్య ప్రజల కోసం గళమెత్తిన ఘనుడు రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా అని, ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. భారతదేశ వ్యాప్తంగా మొబైల్ వినియోగదారులకు పెద్ద ఊరట కలిగించే విషయాన్ని, పార్లమెంట్ సమావేశంలో ప్రస్తావించి, ప్రధాని మోదీతోపాటు, అందరినీ రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా ఆలోచింపజేశారు.


రాఘవ్ చద్దా ఆలోచనలకు సలాం: శివతేజ
(జయంన్యూస్, శ్రీకాకుళం సిటీ)
రాజ్యసభ సభ్యులు రాఘవ్ చద్దా ఆలోచనలకు సలాం
ని, సామాన్య ప్రజల కోసం గళమెత్తిన ఘనుడు అని లయ
క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ
ట్నాయక్ అన్నారు. దేశ వ్యాప్తంగా మొబైల్ వినియోగ
రులకు పెద్ద ఊరట కలిగించే విషయాన్ని పార్లమెంట్‌లో
స్తావించి అందరినీ ఆలోచింపజేశా రన్నారు. ఈ సంద

4) ధర్మో రక్షతి రక్షితః, వృక్షో రక్షతి రక్షితః, మనిషి తప్పులు చేయకుండా సన్మార్గంలో జీవించడానికి ప్రేరేపించే ప్రక్రియ గరుడ పురాణమని, మనం జీవించి ఉన్నప్పుడు ఎలా సత్ప్రవర్తనతో ఉండాలో తెలిపే ఒక జ్ఞాన, విజ్ఞాన సర్వస్వమని, ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు.


జ్ఞాన, విజ్ఞాన
సర్వస్వం గరుడపురాణం

5) 16/04/2026 నాడు స్థానిక మండల వీధికి చెందిన ఎం. శ్రీనివాస రావు కుటుంబానికి, విజయనగరం కు చెందిన మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ. గోపాల్ బృందం, నిత్యావసర సరుకులను అందించారు. ఇందులో భాగముగా ఉర్లం శివతేజ మాట్లాడుతూ అడిగిన వెంటనే విజయనగరం నుండి శ్రీకాకుళం వచ్చి సహాయం చేసిన మాతృభూమి సేవ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికి కష్టమొచ్చినా, అక్కడ వీలైనంతవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, పేద విద్యార్థులకు విద్యా, వైద్య సహాయం, అనాథులకు అంత్యక్రియలు, అన్న, వస్త్రదానాలతో ముందుకు వెళ్తామన్నారు. నిస్సహాయులకు ఆశ్రయం కల్పిస్తామని, పూర్తి వివరాలకు 8790944902 చరవాణిని సంప్రదించాలన్నారు.



6) నగరంలో స్థానిక పట్టణ నిరాశ్రయుల భవనంలో అభాగ్య కుటుంబాలకు అన్నవితరణ కార్యక్రమం 20/04/2026న నిర్వహించారు. ఇందులో పాల్గొన్న టీడీపీ క్లస్టర్ ఇంచార్జి ఉంగటి రమణ మూర్తి మాట్లాడుతూ ఉర్లం శివతేజ పట్నాయక్ అందిస్తున్న సేవలను, ప్రతి రోజు పరోక్షంగా చూస్తున్నానని, ఈ రోజు ప్రత్యక్షంగా చూశానని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్థిక స్థోమత లేకున్నా నిరంతరం సేవే శ్వాసగా నిలుస్తున్నారన్నారని, అటువంటి వ్యక్తి సేవలో నేను పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. వీలున్నంతవరకు, శివతేజతో కలిసి, ప్రతీ ఆదివారం ఉదయం, మధ్యాన్నం, రాత్రి వేళలో అన్నవితరణ చేపడతానని, కొన్ని వేడుకలకు ధనాన్ని వృధా చేయకుండా, ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# ఆలంబన క్షేత్రం

## అవిలాలలో చలివేంద్రం ఏర్పాటు



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో, అవిలాల శ్రీ పిల్లారేశ్వర స్వామి ఆలయం మరియు కరణం శిష్టకరణం ఐక్యవేదిక ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకులు మరియు ఆలయ ధర్మకర్త, శ్రీ అవిలాల శ్రీధర్ పిళ్ళె ఆధ్వర్యంలో, సోమవారం 13-04-2026 మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి పూజలు జరిపి, చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి అవిలాల గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు గారి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేసి, 150 మందికి అన్నము, సాంబారు, రసము, ఉళ్ళగడ్డ తాలింపు, కేసరి, పెరుగుతో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## ధవళేశ్వరం సంఘం అత్యవసర వైద్య ఆర్థిక సహాయం

ధవళేశ్వరం శిష్టకరణ సంఘం సభ్యులు ఐనటువంటి విణెం ప్రకాష్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హాస్పటల్ లో జాయిన్ చేయడం జరిగింది. దాని నిమిత్తం సుమారుగా 6 లక్షలు ఖర్చు ఉండడంతో, మన సంఘం వారు వెంటనే స్పందించి జిల్లా సంఘం వారికి అలాగే రాష్ట్ర సంఘం వారికి తెలియ పరచడం జరిగింది. వారు వెంటనే స్పందిచి అయా సంఘాల తరుపున కొంత ఆర్థిక సహాయం చేశారు. అంతే కాకుండా మన రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి శ్రీ అక్కుమహంతి రాజ మరియు మన తెలుగుదేశం పార్టీ నాయకులు అయినటువంటి శ్రీ ఎర్రమోతు ధర్మరాజు గార్ల చొరవతో, మన ఎమ్మెల్యే శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి ద్వారా సిఎం రిలీఫ్ ఫండ్ నుండి 1,45,199 రూ. రావడం జరిగింది. కావున వారికి మన సంఘం తరపున కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము.

- ఇట్లు ధవళేశ్వరం శిష్టకరణ సంఘం

## సింహాద్రి అప్పన్న భక్తులకు మజ్జిగ పంపిణీ

సింహాచలం సింహాద్రి అప్పన్న చందనోత్సవం సందర్భంగా దర్శనం చేసుకోవడానికి వచ్చిన భక్తులకు మా నాన్నగారి అయిన శ్రీ భానురి వెంకటరావు ( లేట్) గారి పేరున పెట్టిన సేవా సంఘము ద్వారా స్థానిక గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద మజ్జిగ వితరణ పంపిణీ కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనారోగ్యంగా ఉన్నా కొద్దిసేపు పాల్గొని సేవలందించిన విశాఖ సంఘం కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు గారికి మరియు మిత్రుడు శ్రీ మంత్రి సంతోష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సేవాకార్యక్రమానికి సహాయం చేసిన దాతలు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు. మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ సింహాద్రి అప్పన్న ఆశీస్సులు అందించాలని కోరుకుంటూ...

- భానురి శ్రీనివాసరావు, భానురి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి

"మానవ సేవయే మాధవ సేవ"





## ఉచితంగా వయోవృద్ధుల సంఘం మజ్జిగ

13-4-2026 నాడు విజయనగరం జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వేసవి లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం మొదటిరోజు ఉదయం 10 గంటలకు, MRO office దరి రామాలయం ఆవరణలో, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కట్టమూరి చంద్రశేఖర్ ప్రారంభించారు.

అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగుమహంతి మురళి భగవాన్ వారి అమ్మగారు కీ శే సుందరమ్మ వర్ధంతి సందర్భంగా 15-4-2026 నాడు మజ్జిగ పంపిణీ చేశారు.

విజయనగరం జిల్లా వయో వృద్ధుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో చక్కగా నిర్వహిస్తున్న ఈ ఉచిత మజ్జిగ పంపిణీ 60 రోజులు చక్కగా సాగాలని కోరుకుంటున్నాము. దీనిని స్ఫూర్తి గా తీసుకుని సేవాతత్పరులు మిగిలిన ప్రాంతాలలో నిర్వహిస్తారని కోరుకుంటున్నాము.. దీనిలో ప్రధాన భూమిక పోషించిన మన శిష్ట కరణం ప్రముఖులు సీనియర్ సిటిజన్ సంఘం కార్యదర్శి శ్రీ సింగుమహంతి మురళీభగవాన్, కోశాధికారి శ్రీ బలివాడ వెంకట రమణా రావు, కీలక సభ్యుడు శ్రీ కుప్పిలి సత్య వరప్రసాద రావుకు అభినందనలు తెలియజేద్దాం.



# ఆలంబన క్షేత్రం

## మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా వేసవిలో ఉపశమన కార్యక్రమాలు

**1) చలివేంద్రం ఏర్పాటు**



13/04/2026న, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, సంస్థ అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా, వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న బస్సు షెల్టర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాదచారులకు 200 ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు- త్యాడ వేణుగోపాలం గారు, గండ్రేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.


# Free Medicines
# by courier for 100 days

SOLEN
PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


**2) అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ**

13/04/2026న, విజయనగరం పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్, కామాక్షి నగర్, కలెక్టర్ ఆఫీస్ ఏరియాలలో మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ సభ్యుడు శ్రీ పి.వి.ఆర్ మూర్తి సహకారంతో, పట్టణంలో వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో, ఎండలతో సతమతం అవుతున్న పాదచారులకు, రిక్షా పుల్లర్లకు, మరియు భవన నిర్మాణ కార్మికులకు సుమారు 60 ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.



**3) అగ్నిమాపక సిబ్బంది కోసం మజ్జిగ ప్యాకెట్లు**

అలాగే ఈరోజు అగ్నిమాపక దినోత్సవం మరియు వారోత్సవాలు సందర్భంగా, విజయనగరం కలెక్టర్ ఆఫీస్ ఏరియాలో ర్యాలీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు 60 మందికి, ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సంస్థ అధ్యక్షులు & ఫౌండర్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు సాయి తనీష్, జోగారావు తదితరులు పాల్గొన్నారు

**4) వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఉచిత మజ్జిగ**

జగదాంబ నగర్ వాస్తవ్యులు శ్రీ గండ్రేటి సీతారామారావు సహకారంతో, పట్టణంలో వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో, ఎండలతో సతమతం అవుతున్న పాదచారులకు, రిక్షా పుల్లర్లకు, హమాలీలకు మరియు భవన నిర్మాణ కార్మికులకు, వృద్ధులకు, 25/04/2026 న, విజయనగరం పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్, కామాక్షి నగర్, కలెక్టర్ ఆఫీస్, కేఎల్ పురం, ద్వారపూడి జంక్షన్, ఆర్టీఓ ఆఫీస్, సీతం కాలేజ్ ఏరియాలలో, సంస్థ సభ్యుల ద్వారా 100 ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.



## సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

# శ్రీ సింహగిరి కాలేజ్ చే మంత్రి కి శుభాకాంక్షలు

శ్రీ సింహగిరి పరామెడికల్ & శ్రీ సింహగిరి వోకేషనల్ జూనియర్ కాలేజ్ తరఫున, కాలేజ్ కరెస్పాండెంట్ శ్రీ సింహగిరి పట్నాయక్ విద్యార్థులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖల మంత్రివర్యులు, గౌరవ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





# ఎంపి,ఎమ్మెల్యే చే సన్మానం

విజయనగరం పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం లో విజయనగరం వాస్తవ్యులు, శిష్టకరణం సంఘం సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయిన శ్రీ మార్కొండ పట్నాయకుని తిరుపతి రావు కి, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు మరియు గౌరవ శాసనసభ్యులు అదితి గజపతిరాజు గారి చేతులమీదుగా, ఘన సన్మానం జరిగింది.శ్రీ కుప్పిలి వెంకట సత్యారావు మరియు తదితర శిష్ట కరణ సభ్యులు శ్రీ తిరుపతిరావు ని అభినందించారు.



## సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా భూమి దినోత్సవ వేడుకలు

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ESCI) హైదరాబాద్, గచ్చిబౌలిలోని తన ప్రాంగణంలో, 22-4-2026న భూదినోత్సవం ప్రత్యేక సందర్భంగా ఒక ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా అరుదైన మూలకాలు మరియు ఎలక్ట్రిక్ వాహనాలు అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

గౌరవ అతిథులు: ESCI పాలకమండలి నూతనంగా ఎన్నికైన చైర్మన్ డా. రఘుపత్రుని భీమారావు. FCI సభ్యులు, అఖిలభారత శిష్టకరణం సంఘం (AISKA) అధ్యక్షులు, ఇప్పుడు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా పాలకమండలి సభ్యునిగా నియమితులైన శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు శిష్టకరణం. ఇరువురిని ESCI ఘనంగా సత్కరించారు.

ESCI డైరెక్టర్, ఆహ్వానిత వక్తలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ESCI శతాబ్ది కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే స్పేస్ అప్లికేషన్ సెంటర్ మాజీ డైరెక్టర్ & శాస్త్రవేత్త శ్రీ డి.వి. రమణ మూర్తి, AISKA కు చెందిన శ్రీ మంత్రి నరసింహారావు & డి. నరేష్ కూడా పాల్గొన్నారు.





# సౌభ్రాతృత్వ పుట – ఒడిశా

## డా. శ్రీకాంత్ కు సుదీర్ఘ సేవా పురస్కారం

ఘజియాబాద్‌లోని SRM యూనిటీ, ఢిల్లీ NCR రీజియన్ క్యాంపస్‌కు చెందిన డా. సత్య శ్రీకాంత్ బలివాడ కు లాంగ్ స్టాండింగ్ సర్వీస్ రికగ్నిషన్ అవార్డు ప్రదానం చేశారు. అభినందనలు.

అతను డా. ఆర్ భీమారావు కి అల్లుడు. ఆయనచే శ్రీకాంత్ బలివాడ ఇంటర్వ్యూ:

1. మీరు ఎప్పుడు చేరారు? ... 25-8-2009. ఈసీఈ విభాగం, ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఢిల్లీ ఎన్సీఆర్ క్యాంపస్, మోదినగర్, ఘజియాబాద్ 20101

2. పదవి ఏమిటి? ... అసిస్టెంట్ ప్రొఫెసర్ (25-8-2009) à అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి (26-6-2018) à విభాగాధిపతి (పరిశోధన మరియు ప్రచురణలు) 15-2-2019న à ప్రొఫెసర్‌గా పదోన్నతి (9-6-2023).

3. మీ ప్రస్తుత పదవి ఏమిటి? ... ప్రొఫెసర్.

4. సంస్థకు మీ సహకారం ఏమిటి? ... బోధన మరియు పరిశోధన.

5. ఎంత మంది ఎం.టెక్ పట్టభద్రులను తయారు చేశారు? ... 5.

6. ఎన్ని పీహెచ్‌డీలు పూర్తి చేశారు? ... 4 (ప్రదానం చేయబడినవి) + 1 (సమర్పించిన థీసిస్)

7. ఎన్ని పేటెంట్లు? ... - 5 పేటెంట్లు ప్రచురణ మరియు 1 పేటెంట్ మంజూరు.

8. ఎన్ని పుస్తకాలు రాశారు? ... 1 అంతర్జాతీయ పుస్తకం & 3 పుస్తక అధ్యాయాలు.

9. ఎన్ని ప్రాజెక్టులు చేశారు? ... ఏమీ లేవు.

10. ఎన్ని ప్రచురణలు చేశారు? ... 35 ఇండెక్స్డ్ జర్నల్స్, వాటిలో 23 SCI మరియు 12 స్కోపస్.

11. ఇన్ని సంవత్సరాలు సంస్థ మిమ్మల్ని ఎందుకు ఉంచుకుంది? ... నా నిలకడ, అంకితభావం, మరియు బలమైన పని నీతి, ఈ సంస్థ యొక్క మద్దతు మరియు నమ్మకంతో కలిసి నన్ను ఇన్ని సంవత్సరాలు ముందుకు నడిపించాయని నేను నమ్ముతున్నాను.

12. సంస్థకు మీ సందేశం ఏమిటి? ... ఒక అధ్యాపకుడిగా మరియు పరిశోధకుడిగా, విద్యా నైపుణ్యం, నూతనత్వం, మరియు నిజాయితీతో కూడిన సంస్కృతిని పెంపొందించడమే సంస్థ పట్ల నా నిబద్ధత. విద్య కేవలం జ్ఞానాన్ని అందించడమే కాకుండా విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, మరియు జీవితకాల అభ్యాసాన్ని ప్రేరేపించాలని నేను నమ్ముతున్నాను.




## డాక్టర్ భీమారావు గారి పురస్కారాల షెల్ఫ్ ల ఆవిష్కరణ

ఇంజనీర్ మనీష్ మహేంద్ర కోఠారి, IEI అధ్యక్షులు, 19 ఏప్రిల్ 2026న డాక్టర్ ఆర్. భీమారావు గారి అవార్డుల షెల్ఫ్ -02ను మరియు శ్రీమతి కోఠారి గారు షెల్ఫ్ -010ను ఆవిష్కరించారు. ఇంజనీర్ మరియు శ్రీమతి కోఠారి దంపతులను 19 ఏప్రిల్, 2026న ఉదయం 8.30 గంటలకు డాక్టర్ రఘుపాత్రుని భీమారావు మరియు శ్రీమతి ఆశాలత వారి నివాసంలో సత్కరించారు. షెల్ఫ్ -02ను 18 ఏప్రిల్, 2026న భువనేశ్వర్‌లోని IEI, OSC మాజీ ఛైర్మన్ డాక్టర్ సుధాన్షు డాష్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు డాక్టర్ భీమారావు కొన్ని అవార్డులను ఒక బహిరంగ షెల్ఫ్‌లో ఉంచగలుగుతున్నారు. ఈ సందర్భంగా, డాక్టర్ భీమారావు కోఠారి కుటుంబానికి, డాక్టర్ దాష్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు; అలాగే, తమ భవిష్యత్ బంధం మరింత దృఢంగా ఉండేందుకు పెద్దల మరియు యువకుల ఆశీర్వాదాలను కోరారు.







# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## అక్షయ మంగళం – రాయ్‌పూర్‌లో ప్రతిభ, సంప్రదాయాల ఘన సంబరం



పవిత్రమైన అక్షయ తృతీయ సందర్భంగా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర శిష్టీకరణం సంఘం ఏప్రిల్ 19న తమ ఘనమైన సాంస్కృతిక కార్యక్రమం “అక్షయ మంగళం”ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సమాజం నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, అపారమైన ప్రశంసలు లభించాయి.

ఈ కార్యక్రమానికి గౌరవనీయ ముఖ్య అతిథి శ్రీ జి. స్వామి విచ్చేసి, పాల్గొన్న యువతకి గౌరవాన్ని మరియు ప్రోత్సాహాన్ని అందించారు. శిష్టకరణం ప్రముఖులైన డా. రమేష్ పట్నాయక్, శ్రీమతి రాజకుమారి పాత్రో మరియు శ్రీ యు. రవి పట్నాయక్ ఈ కార్యక్రమాన్ని రూపొందించగా,



శ్రీమతి సంధ్యా రాజ్ నారీ శక్తి బృందంతో కలిసి దీనిని విజయవంతంగా నిర్వహించారు.

ఆధ్యాత్మికంగా ఉత్తేజపరిచే, సాంస్కృతికంగా ఉత్సాహభరితమైన అనేక ఘట్టాలతో ఆ సాయంత్రం సాగింది. భక్తిశ్రద్ధలు గల మహిళలు నిర్వహించిన ఘటస్థాపన, పానకం పంపిణీతో పాటు, ప్రియమైన సాంప్రదాయ ఆచారాలు అందంగా పునరుజ్జీవం పొందాయి. ధర్మ పురోహితునికి ధర్మదానం అనే ముఖ్యమైన ఆచారం ఈ కార్యక్రమం యొక్క సాంప్రదాయ సారాన్ని చాటింది. భక్తి, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన నారీశక్తి ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం దివ్యరూపంలో ప్రేక్షకులను ఎంతగానో కదిలించింది.

ఈ కార్యక్రమంలో శ్రీ నటరాజ్ నృత్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటిలో హృద్యమైన గణేశ వందనం, శ్రీ నరసింహ అవతార శక్తివంతమైన చిత్రణ, మరియు సుందరమైన అష్టలక్ష్మి స్తుతి వంటివి వారి కళా నైపుణ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను మరింత పెంచుతూ, విద్యాపరంగా రాణించిన ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించారు. సంవత్సరాల తరబడి అంకితభావంతో సేవ చేసిన వారిని గౌరవిస్తూ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఈ సందర్భం ఉత్సవభరితంగా మరియు గౌరవప్రదంగా మారింది. ఈ వేడుకల మధ్య, దివంగత శ్రీ వై.ఎస్.ఎన్. పాత్రో గారి దాతృత్వాన్ని స్మరించుకున్నప్పుడు భావోద్వేగ క్షణాలు చోటుచేసుకున్నాయి. వై.ఎస్.ఎన్. పాత్రో ట్రస్ట్ ఆశీస్సులు అందించి, శ్రీ నటరాజ్ నృత్యాలయం గ్రూప్‌కు ₹10,000 విరాళంగా ఇచ్చింది. అన్నింటికంటే ముఖ్యంగా, శ్రీ దబ్బిరు ప్రభాకర్ ప్రదర్శించిన శిష్టకర్ణాల కవితాత్మక చిత్రణ ఒక అద్భుతమైన శోభను చేకూర్చి, ఈ కార్యక్రమ సారాంశాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే గొప్ప మరియు సుందరమైన శోభను జోడించింది.

సంప్రదాయం, ప్రతిభ మరియు సామాజిక స్ఫూర్తిల పరిపూర్ణ సమ్మేళనాన్ని




ప్రతిబింబిస్తూ, ఈ కార్యక్రమం మొత్తం సభికులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమం సాంస్కృతిక గర్వానికి మరియు యువ ప్రతిభావంతుల ప్రోత్సాహానికి నిజమైన నిదర్శనంగా నిలిచింది.

